# ఉపాధి కొరకు ఉచిత శిక్షణ


*భద్రాచలం, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి*

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని గిరిజన ప్రాంత నిరుద్యోగ యువతకు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, బ్యూటీషియన్, టైలరింగ్ (మహిళలకు మాత్రమే), రైతులకు తేనెటీగల పెంపకం కోర్సులలో ఉచిత శిక్షణను కల్పించుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ శిక్షణకు ఐదో తరగతి లేదా ఆపైన విద్యార్హత కలిగి ఉండాలని, బ్యూటీషియన్ శిక్షణకు ఎనిమిదో తరగతి పాస్ / ఫెయిల్ అయిన మహిళలు

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 15 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 5



- జేవీఆర్ ఓసీ నుంచి జీరో గ్రేడ్ బొగ్గు రవాణా
- ఆలస్యంగా వెలుగు చూసిన జీ వ్యవహారం
- జీరో గ్రేడ్ బొగ్గు రవాణాలో అధికారుల నిర్లక్ష్యం
- నాసిరకం బొగ్గు సరఫరాతో సంస్థపైనే రవాణా ఖర్చుల భారం

## నాణ్యత లేని బొగ్గు తరలింపుతో...

# రూ. కోట్లలో నష్టం




◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

కొత్తగూడెం ఏరియా పరిధిలోని జేవీఆర్ ఓసీ నుండి నాణ్యతలేని (జీరో) గ్రేడ్ బొగ్గు తవ్వకం జరిపి రవాణా జరపడం ద్వారా సంస్థకు కోట్ల రూపాయలలో నష్టం వాటిల్లింది. గత కొన్ని రోజుల కిందట జరిగిన ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సుమారు రెండు రేకుల మేర బొగ్గును తవ్వి రైల్వే వ్యాగిన్ల ద్వారా రవాణా చేసినట్టు సమాచారం. అయితే ఈ వ్యవహారం ఇప్పుడు కొత్తగూడెం ఏరియా అధికారులు పని నిర్లక్ష్యా వైఖరికి అద్దం పడుతోంది. జీరో గ్రేడ్ బొగ్గు తవ్వకాలు, రవాణా అనేది మార్కెట్ ధరను ప్రభావితం చేస్తుంది. ఇది సింగరేణి సంస్థకు భారీ ఆర్థిక నష్టాన్ని కలిగించడంతో పాటు, తద్వారా సంస్థ వినియోగదారులకు కూడా నష్టాన్ని ముట్టిస్తుంది.

2 లో..

# ఈ రోడ్డుపై నడిచేది ఎట్లా!



ఎమ్మెల్యే జారే దృష్టి సారించాలి



2 లో...

## ఎపిజివి బ్యాంకులో పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్యయత్నం

ఖాతా స్తంభింపజేసి వేదిస్తున్నారని ఆవేదన....

ఐకేపీ, బ్యాంకు అధికారులు వేధిస్తున్నారని ఆరోపణ



2 లో...

# ఉపాధి కొరకు ఉచిత శిక్షణ

(మొదటి పేజీ తరువాయి...)

వయస్సు 18 నుండి 35 సంవత్సరములు కలిగి ఉండాలని, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణకు ఎనిమిదో తరగతి పాస్/ఫెయిల్ అయిన పురుషులు వయసు 18 నుండి 35 సంవత్సరములు కలిగి ఉండాలని, తేనెటీగల పెంపకం శిక్షణకు ఆసక్తి గల యువత మరియు ఆసక్తి గల రైతులు, స్త్రీలు/పురుషులు 18సంవత్సరములనుండి 35సంవత్సరములవయసుకలిగిఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువత మరియు రైతులు, విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ జిరాక్స్, రేషన్ కార్డ్/ఉపాధి హామీ బుక్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ పత్రాలు రెండు ఫొటోస్ తో ఈ నెల 18న ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్ కి హాజరు కావాలని ఆయన తెలుపుతూ పూర్తి సమాచారం కొరకు 6302608905, 8143840906 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఈ రోడ్డుపై నడిచేది ఎట్లా!



*చంద్రుగొండ, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి*

ఏళ్ల తరబడి అదే దుస్థితి...పాదచారులకు, వాహనదారులకు తప్పని కష్టాలు.. పట్టించుకునే నాధుడేడి అంటూ ప్రజల ఆవేదన... చంద్రుగొండ మండల పరిధిలోని గుర్రాయ గూడెంకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు సీతారామ ప్రాజెక్టు పనులు నడిచే సమయంలో భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్డు మొత్తం గుంతలు తేలి చిన్నపాటి వర్షానికి నీళ్లు నిలిచి తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తూ వాహనదారులకు పాదచారులకు చుక్కలు చూపిస్తుందటంలో సందేహం లేదు. ఇది ఇప్పటి సమస్య కాదు సుమారు నాలుగు ఐదు సంవత్సరాల క్రితం నుండి ఇదే పరిస్థితి అధికారులు వస్తున్నారు. ప్రజాప్రతినిధులు చూస్తున్నారు. సమస్య మాత్రం తీరటం లేదు. దీనికి తోడు రైల్వే అండర్ బ్రిడ్జి కింద నీళ్లు నిలిచి ఉండటంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గుర్రై క్షతగాత్రులైన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న వేళ ఈ సమస్య ఆయన దృష్టికి వెళితే ఇట్టే పరిష్కారం అవుతుందని కంపెడాశతో ఇరు గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమస్య పరిష్కరిస్తారని ఆశతో చంద్రుగొండ, గుర్రాయి గూడెం ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు.



## నాణ్యత లేని బొగ్గు తరలింపుతో..

# రూ. కోట్లలో నష్టం

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి*

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిన ఘటన వెలుగులోకి వచ్చింది. సంస్థ ఆధీనంలోని కొత్తగూడెం ఏరియా అధికారులు నిర్లక్ష్యంతో జీరో గ్రేడ్ బొగ్గును తవ్వడమే కాకుండా, వాణిజ్య రవాణా ద్వారా మరింత నష్టం కలిగించారు. ఇక్కడి కొందరు అధికారుల నిర్లక్ష్యానికి కోట్ల రూపాయలు పైనే సంస్థకు నష్టం జరిగింది. సింగరేణి ఓసీ గనులలో ఎక్కువగా ప్రైవేట్ కాంట్రాక్టర్లు బొగ్గు తవ్వకాలు జరుపుతూ ఉంటారు. వీళ్ళకి ఉత్పత్తి వ్యయం కింద టన్నుకు 1400 రూపాయలు సంస్థ చెల్లిస్తుంది. అదే సంస్థ ఉద్యోగులకైతే ఈ వ్యయం మరో రెండున్నర వంతుల ఎక్కువగా ఉంటుంది. సుమారు 3800 టన్నుల బొగ్గును.. రవాణా భాషలో ఒక రేకుగా సూచిస్తారు. ఒక గూడ్స్ ట్రైన్లో ఉండే 56 భోగిలకు సరిపడా సామర్థ్యంతో ఈ ఒక్క రేకు బొగ్గును తరలిస్తారు. అయితే ఈ వ్యవహారంలో మొత్తం రెండు రేకులకు గాను 7600 టన్నుల బొగ్గును తవ్వకాలు జరిపి రవాణా చేసినట్టు తెలుస్తోంది. ఈ బొగ్గును ప్రైవేట్ కాంట్రాక్టర్ల ద్వారా తవ్వకాలు జరిపితే సుమారు రూ. కోటి 10 లక్షలు. సంస్థ ఉద్యోగుల ద్వారానైతే మూడున్నర కోట్ల పై మాటే ఉత్పత్తి వ్యయమవుతుంది. ఇది కాక సంస్థ బొగ్గు అమ్మకాలు చేస్తున్న ఆయా సంస్థలకు ఇలాంటి జీరో గ్రేడ్ బొగ్గును తరలిస్తే రవాణా ఖర్చులతో పాటు డ్యామరేజ్ చార్జెస్ అంటూ సింగరేణి అదనంగా పెనాల్టీ చార్జీలు భరించాల్సి ఉంటుంది.

### -నిర్లక్ష్యానికి నిలువుటద్దం

సుమారు 7600 టన్నుల జీరో గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి, రవాణా అంశం ఇప్పుడు కొత్తగూడెం ఏరియా ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది. సాధారణంగా ఓపెన్ కాస్ట్ గనులలో బొగ్గును క్వాలిటీతో పాటు సంబంధిత అధికారుల ముందస్తు తనిఖీల ద్వారా తవ్వకాలు జరపాల్సి ఉంటుంది. తదుపరిగా రోజువారీ ఉత్పత్తి అయిన బొగ్గును సి హెచ్ పి (కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్) ఆవరణలో ఉన్న సర్ఫేస్ యార్డులలో క్వాలిటీ ఇన్చార్జీలు డైలీ గ్రేడ్ క్వాలిటీ చెక్ చేసి రోజువారీ ఆయా రవాణాను బట్టి మూడు రకాల శాంపిల్స్ ను ఎంచుకుంటారు. ఇందులో కొనుగోలు, అమ్మకపు దారులకి చెరొక శాంపిల్స్ తోపాటు మరొకటిని అదనంగా నిల్వ ఉంచుతారు. ఇది సంస్థలో తప్పక పాటించవలసిన నియమనిబంధనలు. అయితే ఇన్నివిడతలలో పకడ్బందీ పర్యవేక్షణ ఉన్నప్పటికీ జీరో గ్రేడ్ బొగ్గును రవాణా చేయడంలో అధికారం నిర్లక్ష్యం ఎంత మేరకు ఉందో స్పష్టంగా అర్థమవుతుంది. సాధారణంగా సింగరేణి జీ-5. జీ-6 గ్రేడ్లతో మొదలుకొని జీ-14, జీ-15 గ్రేడ్ల రకాన్ని నాణ్యత గల బొగ్గుగా సూచిస్తుంది. ఒకవేళ ఆపై నాసిరకమైన బొగ్గును తవ్వకం జరిపితే జీ-7 జీ-8 రకంలో వాటిని మిశ్రమం చేసి స్థిరమైన గ్రేడ్, ధరను నిర్ణయించి వినియోగదారులకు రవాణా చేస్తారు. కానీ ఇక్కడి అధికారులు మాత్రం నేరుగా నాసిరకం బొగ్గునే తరలించడం వారి నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోంది.

### జీ- 17 తడిసిన బొగ్గు

**- ఏరియా జీఎం షాలేమ రాజు**



అంతా నాణ్యత లేని బొగ్గు కాదు.. గ్రేడ్-17లో తడిసిన రకం అది. దీని వల్ల సంస్థకు అంత నష్టం ఏమి జరగదు. సాధారణ తవ్వకం. రవాణాలో భాగంగానే జరిగిన విషయమది. దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం లేదు. ఇవన్నీ సర్వసాధారణ విషయాలే.

## ఏపిజివి బ్యాంకులో పెట్రోల్ పోసుకొని

# వ్యక్తి ఆత్మహత్యయత్నం

**ఖాతాస్తంభింపజేసి వేదిస్తున్నారని ఆవేదన....**

**ఐకేపీ, బ్యాంకు అధికారులు వేధిస్తున్నారని ఆరోపణ**

*ములకలపల్లి, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:*

అప్పులేకపోయినా ఐకెపి అధికారుల ప్రోద్బలంతో తన భార్య ఖాతాను స్తంభింపజేసి, ఖాతాలోని డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నారనే మనస్థాపంతో ఒంటి పై పెట్రోల్ పోసుకొని బ్యాంకు ఆవరణంలో ఆత్మహత్యకు యత్నించిన ఘటన సోమవారం మండలంలో సంచలనమైంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మోటుగూడెం గ్రామానికి చెందిన బుడిపూడి సుజాత కు ఏపీజీవి బి జగన్నాధ పురం బ్రాంచ్ నందు ఖాతా కలదు. తన భర్త బుడిపూడి వెంకటేష్ ఆంధ్రలో కరెంటు పనులకు వెళ్లాడు. దసరా సందర్భంగా తనకు చేసిన కూలి డబ్బులు రూ 13వేలను తన భార్య సుజాత ఖాతాలో కి జమ చేయించి, ఇంటికి వచ్చాడు. బ్యాంకులో ఎలాంటి అప్పు లేకపోయినా ఖాతాను స్తంభింపజేసీ, ఐదు రోజుకుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా, ఖాతాలోని డబ్బులు ఇవ్వకుండా బ్యాంకు అధికారులు వేధిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. సోమవారం బ్యాంకుకు డబ్బుల కోసం వచ్చిన బాధితులకు డ్వాక్రాలో అప్పు ఉంది అందుకే హోల్డ్ చేసాము. గ్రామదిపిక చెపితేనే హోల్డ్ తిస్తామని బ్యాంకు అధికారులు తెలపడంతో మనస్తాపం చెందిన వెంకటేష్ బ్యాంకు ఆవరణంలో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన స్థానికులు అతడిని వారించి, నచ్చకపోవడంతో పరిస్థితి సర్దుమణిగింది. సదరు వ్యక్తి ఆత్మహత్యకు యత్నించడంతో తేరుకున్న బ్యాంకు అధికారులు సదరు మహిళ ఖాతాను హోల్డ్ నుంచి తీసి డబ్బులు తీసుకోవచ్చు అని మహిళకు తెలిపారు. ఖాతా స్తంభించటానికి కారణాలు తెలపాలని బ్యాంకు అధికారులను లిఖితపూర్వకంగా సదరు మహిళ కోరగా, గ్రామదిపిక హోల్డ్ చేయమంటే చేశామని, సదరు మహిళ బ్యాంకులో ఎలాంటి అప్పు లేదని లిఖితపూర్వకంగా ఇవ్వడం కోసం మెరుపు. ఈ విషయమై ఐకెపి ఏపీఎం సంపత్ ను వివరణ కోరగా సదరు మహిళ శ్రీనిధిలో రుణం తీసుకొని చెల్లించడం లేదని అందుకే బ్యాంకు అధికారులతో ఖాతా ను స్తంభింప జేయటం జరిగిందని, క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఏపీఎం తెలిపారు.





# కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలి

## జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేత

### – సేవాలాల్ సేన జిల్లా కమిటీ



**టేకులపల్లి, అక్టోబర్14, ప్రజాజ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను సోమవారం సేవాలాల్ సేన జిల్లా కమిటీ కలిసి కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని,భూక్యా సాగర్ నాయక్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని,సాగర్ నాయక్ భార్యకు గ్రూప్–2 ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ఏదైతే భూక్య సాగర్ నాయక్ తన వాంగ్మూలంలో ప్రస్తావించిన పేర్లను పరిగణలోకి తీసుకొని వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, పీడీయాక్ట్ కేసు పెట్టి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో,సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సేవాలాల్ యువ సేన రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట కార్యదర్శి భూక్యా శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్,జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు వాంకుడోత్ రమేష్ నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సపవట్ సీతారాం నాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రైతుసేన అధ్యక్షులు బద్రు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధరంసోత్ పవన్ కళ్యాణ్ నాయక్, జూలూరుపాడు మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 21 ఇంక్లైన్ లోని కార్మికుల ప్రతీకలను పరిశీలించిన జీఎం





**ఇల్లందు, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని 21 ఇంక్లైన్ లోని సింగరేణి కార్మికుల ప్రతీకలను సోమవారం ఏరియా జియం జాన్ ఆనంద్ పరిశీలించారు. సింగరేణి సంస్థలోని కార్మిక పని విధివిధానాలను కనభరిచేలా విగ్రహాలను రూపొందించి ఇల్లందు పట్టణంలోని అనువైన ప్రదేశం పరిశీలించి అక్కడ ఆయా విగ్రహాలను ఏర్పాటు చేసి తద్వారా సింగరేణి సంస్థ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిభింబించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం సివిల్ రవికుమార్, ఏరియా వర్క్ షాప్, సెక్యూరిటీ అధికారులు నాగరాజు నాయక్, అంజిరెడ్డి, గుర్తింపు సంఘ నేత కె. సారయ్య, ప్రాతినిధ్య సంఘ నేత జె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఓ పవర్ గా వేణు

## డి.టి ఆర్. ఓ ఎఫ్ఆర్ గా లక్ష్మీనారాయణ





**భద్రాచలం, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి**

భద్రాచల పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం పలువురు అధికారులు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఐటీడీఏ కార్యాలయంలోని విద్యుత్ శాఖ విభాగంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (పవర్)గా టి వేణు బాధ్యతలు స్వీకరించారు. భద్రాచలంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లో ఏడిఈ ఆపరేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీలలో భాగంగా ఏపిఓ పవర్ గా విధులలో చేరి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ మరియు విద్యుత్ విభాగం ఏఈ మునీర్ పాషా, చలపతి, సుమన్ తదితరులు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా అటవీ హక్కు చట్టం విభాగంలో డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ (ఎఫ్ ఏ సి) గా ఎం. లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు (ఎలక్షన్) విభాగంలో విధులు నిర్వహిస్తూ, కొత్తగూడెం తాసిల్దార్ వారి ఉత్తర్వుల ద్వారా డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ గా విధులలో చేరి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ విభాగంలోని సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీ....

**బూర్గంపాడు, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి**

బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో గతంలో విధులు నిర్వహించిన భూక్య సాగర్ ఆదివారం మృతి చెందాడు. సాగరకు నివాళులర్పిస్తూ మండల పరిదిలోని అంజనాపురం గ్రామస్థులు సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు .సాగర్ మృతికి కారణమైన నేరస్తుల్ని వెంటనే శిక్షించాలని,వారి కుటుంబానికి న్యాయం చేయాలని,అంజనాపురం గ్రామస్తులు,యువకులు, పెద్దలు,విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# భద్రాద్రిలో కన్నుల పండువగా సాగిన సీతారాముల కల్యాణం



**భద్రాచలం, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సోమవారం స్వామి వారు ముత్తంగి (ముత్యాల) అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈనేపద్యంలో ముందుగా నాలుగున్నర గంటలకు ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి, అనంతరం ఆరాధన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి ఘనంగా నిత్యకళ్యాణం సేవను అర్చకస్వాములు నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా నిత్య కల్యాణ మూర్తులను నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకొచ్చారు. నిత్యకల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్రబంధనం, కన్యాదానాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు అనంతరం శుభ ముహూర్తాన జీలకర్ర బెల్లం మాంగల్యధారణ తలంబ్రాలు వేద ఆశీర్వచనంతో కల్యాణ ప్రక్రియ ముగిసింది. కల్యాణంలో పాల్గొన్న ఉభయ దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదాలకు అందజేశారు.

# ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి**

భద్రాచల పట్టణంలోని ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ ను నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ గిరిజన దర్బార్ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ పాల్గొని వివిధ శాఖలకు చెందిన యూనిట్ అధికారుల సమక్షంలో గిరిజనుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ గిరిజన దర్బార్ లో ముఖ్యంగా పోడుభూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకార్ రుణాలు, గురుకులం కళాశాల, పాఠశాలల్లో సీట్ల కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఆర్.సి.ఓ గురుకులం నాగార్జునరావు, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఎస్ఓ , ఏపీ ఓ పవర్ మునీర్ పాషా, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఉద్యానవనాధికారి ఉదయ్, ఎడి అగ్రికల్చర్ భాస్కర్, కొండ రెడ్ల అధికారి నరేష్, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, జేడీఎం హరికృష్ణ, హెచ్ ఈ ఓ లింగా నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌమ్య,మరియు ఇతర విభాగాల సిబ్బంది సుగుణ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ



**బూర్గంపహాడ్, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి**

కొత్తగూడెంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో ఐద్వా ఆధ్వర్యంలో జరపతలపెట్టి నరాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం ఐద్వా మహిళా సంఘం నాయకురాళ్లు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. సుందరయ్యనగర్లో ఇంటింటికి వెళ్లి ఈ కరపత్రాలు పంచుతూ మహాసభలకు వేలాదిగా తరలివచ్చి మహిళా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని, మహిళలపై జరుగుతున్నదాడులు, అత్యాచారాలు దేశంలో తీవ్రంగా పెరిగిపోతున్నాయని వాటికి అరికట్టేందుకు ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందని, ఈ సభల్లో సీపీఎం పొలిట్బ్యూరో సభ్యులు బృందాకారత్ పాల్గొంటారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవులూరి నాగమణి, నూర్జన్, సుజాత, శ్రీదేవి, కుమారి, వెంకటరమణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ పాలన నడుస్తుంది : గోపగాని



**గుండాల, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ప్రజాస్వామ్య బద్దంగా నడుస్తుందని ఈ ప్రభుత్వాన్నికాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని జనసమితి రాష్ట్రనాయకులు గోపగాని శంకర్రావు అన్నారు సోమవారం నాడు గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సభ్యత కార్యక్రమం నడుస్తుందని అందులో భాగంగా గుండాల మండల పార్టీ సమావేశం నిర్వహించి సభ్యత్వనమోదును త్వరతగా పూర్తి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు ప్రతి నియోజకవర్గంలో 1000 క్రియాశీలక సభ్యత్వాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమాలతో పాటు అభివృద్ధికి నడుము కట్టిందని ప్రజలు మేధావులు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికాపాడుకుంటూ ప్రభుత్వాన్నిమోయాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి మండల నాయకులు గొల్లపల్లి రమేష్ భద్రం రాములు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాళ్లగొమ్మూరులో నూతన భవనాలు ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి




**బూర్గంపహాడ్, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి**

మండల పరిధిలోని తాళ్లగొమ్మూరులో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 2.45 గంటలకు పర్యటించనున్నట్లు ఎంపీడీవో కుడుముల జమలారెడ్డి సోమవారం తెలిపారు. గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని, ఐటీసీ, పంచాయతీ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాలను ఆయన ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం మణుగూరు పర్యటనకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

# ఎల్.ఎస్.ఎన్ ఓబి కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలి

**– కే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేత**

**– జేఏసీ నేతలు**



**టేకులపల్లి, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:**

ఇల్లందు ఏరియా కోయగూడెం ఓ పెన్ కాస్ట్ లో ఎల్ ఎస్ ఎన్ ఓబి కంపెనీ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని టేకులపల్లి రాజకీయ కార్మిక ప్రజాసంఘాల జేఏసీ నాయకులు ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తున్న ఎల్.ఎస్.ఎన్.ఓబి కార్మికుల వేతనాలను సకాలంలో ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇదే వైఖరిని గత సంవత్సరంగా కొనసాగటంతో కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మానసిక ఒత్తిడికి గురవుతున్నారని టేకులపల్లి రాజకీయ కార్మిక ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు. కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించలేని ఎల్ ఎస్.ఎన్ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి నూతన టెండర్ను పిలవాలని జేఏసీ నాయకులు కోరారు. ఎల్ఎస్ఎన్ కంపెనీకార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని వారిని మానసిక వేదనకు గురి చేస్తుందని కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఈ కంపెనీ కార్మికుల ఎడల నియంతలవ్యవహరిస్తుందని వారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే సరిపోతుందని అని ప్రశ్నించిన ప్రతీ కార్మికుని వేధించి ఉద్యోగం నుండి తొలగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనము నుండి ఈపీఎఫ్ పేరుతో కట్ చేసి వారి ఈపీఎఫ్ ఖాతాలో జమ చేయకుండా ఆరు నెలల నుండి వారు ఇష్టానుసారంగా చేస్తుందని వారు ఆరోపించారు. అయితే ఆరు నెలల ఈపీఎఫ్ డబ్బులకు వడ్డీతో సహా చెల్లించాలని జేపీసీ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా అనేక రకాల సమస్యల చిట్టాగా ఎల్. ఎస్.ఎన్ కంపెనీ ఉందని వాటి సమస్యల పరిష్కారం కోసం అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లక్కినేని సురేందర్రావు భూక్య దళిసింగ్ నాయక్.డి.ప్రసాద్.ధర్మపురి వీరబ్రహ్మాచారి.మాలోత్ శివ నాయక్.బొమ్మెర్ల వరప్రసాద్. భూక్య హార్జ,కల్తి వెంకటేశ్వర్లు చీమల సత్యనారాయణ, డి కృష్ణ,బి. ఈర్య, జరుపల సుందర్,కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు,ఎస్.కే యాకూబ్ షావలి,పాయం వెంకటేశ్వర్లు,బి.రామ్ సింగ్, బి.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఒత్తిళ్లకు అధికారులదే బాధ్యత

**– బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**




**బూర్గంపహాడ్, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి**

జిల్లాలో రాజకీయ వత్తిళ్లు అధికమయ్యాయని...రాజకీయంగా ఉన్న వత్తిళ్లకు అధికారులు తలొగ్గకుండా సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని, రాజకీయ వత్తిళ్లు ఉన్నాయంటూ అధికారులు సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని దానికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు శాఖలో ఎందుకు ఆత్మహత్యలు జరుగుతున్నాయి...దానికి కారణమెవరు ఎస్పీ, ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలి...ప్రతి పోలీస్టేషన్లో ఏం జరుగుతుందో నివేదికలు తెప్పించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు రాజకీయ నాయకుల కోసం పనిచేస్తున్నారా... ప్రజల కోసం పనిచేస్తున్నారా అంటూ మండిపడ్డారు. పోలీసుశాఖలో వరుస ఆత్మహత్యలపై పోలీసుశాఖ ఉన్నతాధికారులు దర్యాప్తు చేయాలని... పోలీసులే ఆత్మహత్యలు చేసుకుంటే ప్రజలకు ఎలాంటి రక్షణ కల్పిస్తారని పోలీసుశాఖ తీరుపై మండిపడ్డారు. తాజాగా జరిగిన కానిస్టేబుల్ సాగర్ ఆత్మహత్యకు కారకులైన వారిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలపై దృష్టిసారించకపోతే బీజేపీ ద్వారా రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ కమీషన్, మానవహక్కుల కమీషన్, మహిళా కమీషన్తో పాటు కేంద్రంలో ఉన్న మా మంత్రులు బండి సంజయ్, కిషన్రెడ్డి వంటి వారికి నివేదికలు అందించి న్యాయం జరిగేలా చూస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కిసాన్మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు బాలునాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు బీరక సాయిశ్రీను, చుక్కపల్లి బాలాజీ, రవినాయక్లు పాల్గొన్నారు.

# నాయకపోడు కుటుంబాలకు అండగా ఉంటా

## నాయకపోడు జిల్లా అధ్యక్షుడిగా సోమిని

**అశ్వారావు పేట, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:**

నాయకుడు జిల్లా అధ్యక్షులుగా అశ్వారావుపేట మండలానికి చెందిన వేదాంతపురం గ్రామ మాజీ సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గ కేంద్రంలో జరిగిన జిల్లా ఆయకపోడు సంఘ సమావేశంలో కమిటీ అధ్యక్షులు శ్రీ పసల బుచ్చయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ పూసి గోవర్ధన్ భోగి వీరాస్వామి సంగం నాగేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు సమక్షంలో కమిటీ సభ్యులు నాయక పోడు పెద్దల సమక్షంలో నాయకుడు జిల్లా అధ్యక్షులుగా సోమిని శివశంకర ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా తాళ్ల దుర్గయ్యతో పాటు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన సోమిని శివశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ నాయక పోడు సభ్యుల సమస్యలను సంఘ పెద్దలతో కలిసి అధికారులతో చర్చించి పరిష్కరిస్తానన్నారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ ప్రభుత్వం నుండి అందవలసిన సంక్షేమాన్ని అందించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు సభ్యులు భారీగా హాజరయ్యారు.





## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

### ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు

**ములకలపల్లి, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:**

పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులపై ములకలపల్లి పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ని విజయపూరి కాలనీలో పేకాటాడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ములకలపల్లి పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఆడుతున్న ఏడుగు రు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ 19వందలు, ఓ చరవాణి ని స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తులపై వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# వ్యసనాలకు బానిస కావొద్దు





## మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు చేసుకోవద్దు... ఎస్సై యాయతి రాజు

**అశ్వారావుపేట, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:**

యువత మత్తు పదార్థాలతో వ్యసనాలకు బానిసై జీవితాలు చిత్తు చేసుకోవద్దని అశ్వారావుపేట ఎస్సై యాయతి రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, కిరాణా దుకాణాలు, అనుమానస్పద ప్రాంతాలలో పోలీస్ డాగ్ తో తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, విక్రయం చట్టరీత్య నేరమని తాత్కాలిక ఆనందాల కోసం వాటికి బానిస కావద్దన్నారు. మత్తు పదార్థాల వలన మీ వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు కూడా నాశనమవుతాయన్నారు. గంజాయి మత్తు పదార్థాల విక్రయం, వినియోగంపై ఎటువంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఐ విజయ్, డాగ్ హ్యాండ్లర్ శివశంకర్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్సనల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేత

★ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ను కార్మికులకు ఇవ్వాలి

★ కార్మిక సమస్యలపై ఒకటేనా రాజకీయ సంఘాలు



**టేకులపల్లి, అక్టోబర్14, ప్రజాజ్యోతి :**

ఇల్లందు ఏరియా కోయగూడెం ఎల్.ఎస్.ఎన్ కంపెనీలోపని చేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాలలోని వాటా పేరిట బోనస్ ను వారి ఖాత లోజమ చేయాలని పర్సనల్ మేనేజర్ కు టేకులపల్లి జేఏసీ నాయకులు వినతి పత్రంఅందజేశారు. ఇప్పటివరకు కార్మికుల సమస్యలపై పోరాటం చేయడానికి కలిసికట్టుగా ఉంటే అధిక బలం తోడు అవుతుందని నిర్ణయం తీసుకొని టేకులపల్లి మండల లో ఉన్న రాజకీయ పార్టీలు రాజకీయ పార్టీల కార్మిక సంఘాలు గా ఏర్పడి కార్మికులకు న్యాయం జరిగేలా పోరాటాలు చేస్తామని జేఏసీ మండల అధ్యక్షుడు లక్కినేని సురేందర్ తెలిపారు.

# పిఓ కు వినత పత్రం అందజేత

## అర్హులైన ప్రతీ కార్మికుడికి బోనస్ ఇవ్వాలి

## ఎల్ ఎస్ ఎన్ ప్రాజెక్ట్ మేనేజర్ వివరణ ఇవ్వాలి



**టేకులపల్లి, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి :**

ఎల్ ఎస్ ఎన్ కంపెనీలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి ఒక్క కార్మికులకు బోనస్ ఇవ్వాలని ఐ ఎన్ టి యు సి గౌరవ సలహాదారుడు కోరం సురేందర్ ఆధ్వర్యంలో కోయగూడెం పిఓకు వినతి పత్రం అందజేశారు. అనంతరం కోరం సురేందర్ మాట్లాడుతూ సింగరేణి కే.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ సమక్షన ఎల్.ఎస్.ఎన్ ప్రాజెక్టు మేనేజర్ రాజా మోహన్ రెడ్డి కార్మికుల గురించి పూర్తి వివరణ ఇవ్వాలని అడగడం జరిగింది. ఈ విషయంలో ఎల్.ఎస్.ఎన్ జనరల్ మేనేజర్ శివ అనారోగ్యం వలన అందుబాటులో లేరు కనుక ఈ వారం రోజులలో సారూ వస్తారని, మా సార్ తో మాట్లాడి ఒక తేదీ నిర్ణయించు కొని రేపు చెప్పు తానని, పి ఓ ఆదేశాను సారం రేపు లేదా ఎల్లుండి కార్మికుల ఖాతాలో 5000 బోనస్ జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ప్రెసిడెంట్ ముచ్చ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సర్దార్, మోకాళ్ళ పోషాలు మరియు యూనియన్ సభ్యులు కార్మిక నాయకులు,పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

## ఇందిరమ్మ గ్రామ కమిటీల ఎంపిక లో పారదర్శకత పాటించాలి

## –సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్



**ములకలపల్లి, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:**

అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోరకు గ్రామ కమిటీల ఎంపిక మొదలుపెట్ట బోతుందని కమిటీల ఏర్పాటు లో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఉండాలన్నారు. ఎటువంటి రాజకీయ జోక్యం ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రెండు లక్షల దాటిన రైతులకు వెంటనే రైతు రుణాలు మాఫీ చేసి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ఆరు గ్యారంటీల అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలని సమీకరించి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాలోతు రావూజా, వూకంటి రవి కుమార్, పోడియం వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, గోపగాని లక్ష్మీ, నరసయ్య, బైరు ప్రసాద్, పాయం అమల, కుంజా రాంమూర్తి, డిష్ రాంబాబు, బుగ్గా వెంకటనర్సమ్మ, వర్షా శ్రీరాములు, వర్క రుక్మధరావు, పద్దం తిరుపతమ్మ, సున్నం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి అందచేసిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి



**ములకలపల్లి, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:**

మండలం పరిధిలోని పొగళ్లపల్లి పంచాయితీ రాజుపేట గ్రామానికి చెందిన కె అనిరుద్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో మంజూరైన 2.5 లక్షల రూపాయల ఎల్ఓసిని సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి, అనిరుద్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు శనగపపాటి రవి, సురభి రాజేష్, మేకల రాజేష్, పాలకుర్తి సుమిత్, వేముల రోశయ్య, ఈర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.